# ఉమ్మడి వరంగల్ తరంగాలు

హనుమకొండ - వరంగల్ - జనగామ - మహబూబాబాద్ - భూపాలపల్లి - ములుగు



తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460




# కాంగ్రెస్ ద్వేష పూరిత పార్టీ



మోదీ ఆయన తల్లిపై అవమానకర వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు
విదేశీ సంస్కృతిలో పుట్టి పెరిగిన రాహుల్
గాంధీకి తల్లి విలువ ఏం తెలుసు
విలువలు లేని నీచపు పార్టీ
విద్వేషం వెదజల్లడమే రాహుల్ గాంధీ నైజం
బిజెపి ప్రభుత్వం అనుక్షణం ప్రజా
సంక్షేమం కోసం పాటుపడుతోంది
అభివృద్ధి,సంక్షేమమే ఓట్లు తెచ్చి పెడతాయని
ఇలా దిగజారుడు వ్యాఖ్యలతో కాదు
మోడీ కి రాహుల్ బహిరంగ క్షమాపణ చెప్పాలి
బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 30,తరంగాలు :** దేశం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ ని అకారణంగా దూషించడమే కాక ఆయన తల్లిపై కూడా అనుచిత వ్యాఖ్యలు కాంగ్రెస్ కార్యకర్తలు చేయడం సిగ్గుచేటని వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ధ్వజమెత్తారు. శనివారం వరంగల్ చౌరస్తాలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో జిల్లా బీజేపీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూకాంగ్రెస్



ద్వేషపూరిత పార్టీ అని, దానికి రెచ్చగొట్టడమే ఆ పార్టీ అధినేత విలువలంటూ లేవని విద్వేషాలను రాహుల్ గాంధీ నైజం అని

2

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

తెలంగాణా రాష్ట్ర ఆర్.టి.ఐ కమీషనర్ లు పి.వి
శ్రీనివాసరావు, బి. అయోధ్య రెడ్డి



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 30,తరంగాలు :** శ్రీ భద్రకాళి అమ్మవారిని తెలంగాణా రాష్ట్ర ఆర్.టి.ఐ కమీషనర్ లు పి.వి శ్రీనివాసరావు, బి. అయోధ్య రెడ్డి దర్శించుకుని,ప్రత్యేక పూజలు చేశారు.కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర

2

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే

# దేశం అభివృద్ధి సాధ్యం

విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించలంటే
దృఢమైన సంకల్పంతో పనిచేయాలి.
మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం
అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపడుతుంది
వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**హన్మకొండ ప్రతినిధి, ఆగస్టు 30,తరంగాలు :** మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. భీమారం



2

# విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

మహాత్మా జ్యోతిబా పూలే
గురుకుల పాఠశాలను
ఆకస్మికంగా తనిఖీ చేసిన
కలెక్టర్.
విద్యార్థులతో కలిసి రాత్రి
భోజనం చేసిన వరంగల్ జిల్లా
కలెక్టర్ డాక్టర్ సత్య శారద



2

# వైద్య ఆరోగ్య సేవలపై సమీక్ష

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, 30 ఆగస్టు, తరంగాలు:** వరంగల్ జిల్లాలోనీ ప్రభుత్వ ఆసుపత్రులు సీకేఎం , ఎంజీఎం వరంగల్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నర్సంపేట, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, సూపరింటెండెంట్, ఆర్ ఎం ఓ లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో వరంగల్ కలెక్టరేట్ చాంబర్లో డాక్టర్ సత్య శారద కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ అధ్యక్షతన వైద్య ఆరోగ్య సేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ముందుగా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న సేవలు తెలుసుకొని వాటిలో ఉన్న సమస్యలను అధిగమించడానికిపరిష్కార మార్గాలను తెలిపారు.సికేఎం ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవల్లో అంతరాయాన్ని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రేడియాలజిస్ట్, మత్తు డాక్టర్లు ,కొరత ఉండటం వలన సేవలు అందించడానికి అంతరాయం

2

2

# కాంగ్రెస్ ద్వేష పూరిత పార్టీ

(మొదటి తరువాయి) ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్ అధికార్ యాత్ర పేరుతో బీహార్ రాష్ట్రంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన కార్యక్రమాల్లో ఆ పార్టీ కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోడీ ఆయన తల్లి పై అభ్యంతరకర రీతిలో వ్యాఖ్యలు చేయడం, దానిని రాహుల్ గాంధీ వాటిని ఖండించక పోవడం ఆయన విష సంస్కృతికి నిదర్శనమని మండిపడ్డారు. విదేశీ సంస్కృతిలో పుట్టి పెరిగిన రాహుల్ గాంధీకి తల్లి విలువ ఏం తెలుసు అని ప్రశ్నించారు. ఓట్ల రాజకీయాల కోసం కన్నతల్లిని రాజకీయాల్లోకి లాగి విషపు ఆనందాన్ని రాహుల్ గాంధీ పొందుతున్నారని ఘాటుగా విమర్శించారు. జరిగిన దానికి బాధ్యత వహిస్తూ రాహుల్ గాంధీ వెంటనే ప్రధాని మోదీ ఆయన తల్లికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.
నరేంద్ర మోడీ నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్ళని ఆయనను ఆయన తల్లి విలువలతో పెంచిందని మరి విదేశాల్లో పుట్టి పెరిగిన సోనియమ్మ రాహుల్ గాంధీకి నేర్పిన, విలువలు ఇవేనా అంటూ ధ్వజమెత్తారు. రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేని ఓ ఆదర్శవంతమైన తల్లిని ఇలా తన స్వార్థం కోసం వాడుకోనే రాహుల్ గాంధీ దిగజారుడుతనాన్నీ దేశ ప్రజలు అసహ్యించుకుంటున్నారని గంట రవికుమార్ వెల్లడించారు.దేశ ప్రధాని అవుతానని కలలుగా అంటున్న రాహుల్ కు రానున్న రోజుల్లో కనీసం డిపాజిట్ కూడా రాదని పేర్కొన్నారు. ఓట్ల కోసం



కాంగ్రెస్ పార్టీ మరింతగా దిగజారుతోందని విమర్శించారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ దిగజారుతానానికి ప్రజలు ఆ పార్టీని మరింతగా చీకొడతారని గంట రవికుమార్ పేర్కొన్నారు.బీహార్లో ప్రజల్ని తప్పుదారి పట్టిస్తూ విద్వేషపూరిత సంస్కృతికి రాహుల్ గాంధీ ఆద్యం పోస్తున్నారని విమర్శించారు కాంగ్రెస్ ఎన్ని కుయుక్తులు పండిన దేశ ప్రజలు చూస్తున్నారని వారికి తగిన గుణపాఠం కచ్చితంగా చెబుతారని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం అనుక్షణం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతోందని రవికుమార్ పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ఓట్లు తెచ్చి పెడతాయని ఇలా దిగజారుడు వ్యాఖ్యలతో కాదని రవికుమార్ కాంగ్రెస్కు చురకలు అంటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కాసు శిల్పా, మహిళా మోర్చా నాయకురాలు పిట్టల సరస్వతి, మార్త ఉషారాణి, స్వర్ణ, రాజేశ్వరి, ఉమాదేవి, స్వరూప,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, గడల కుమార్, పైర్తా ఆనంద్, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి, ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుదర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్,జిల్లా విశ్వకర్మ సెల్ కన్వీనర్ శ్రీరామోజు మోహన చారి, కార్యాలయ కార్యదర్శి పెద్ది నవీన్, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, అపురూప రజనీష్, బోరిగం నాగరాజు, మరియు బిజెపి నాయకులు కర్నే రవీందర్, అంకాల జనార్ధన్, వైట్ల గణేష్, మామిడాల సతీష్, అల్లి అజయ్, జెట్లింగ్ శివ, గోల రాజకుమార్ మడిపల్లి నాగరాజు గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**వరంగల్ ప్రతినిధి: 30 ఆగష్టు, తరంగాలు:**ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.జిల్లాలోని ఖానాపూర్ మండలం అయినపల్లిలో గల మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలకు శనివారం సాయంత్రం చేరుకున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారద విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం, హాజరు, సంబంధిత రిజిస్టర్లను పరిశీలించి దినచర్యపై ఆరా తీశారు. హాస్టల్ ప్రాంగణాన్ని, వంటశాలను, స్టోర్ రూం, కూరగాయలు భద్రపరిచే గదిని, హాస్టల్ పరిసరాలను స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయని ప్రిన్సిపాల్ జయశ్రీ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో మమేకమై ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ ఉల్లాసంగా వారితో అర్ధరాత్రి వరకు గడిపారు.విద్యార్థుల రోజువారి దినచర్య గురించి ఆరా తీశారు.విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందేంచే, స్ఫూర్తిని కలిగించే లఘు వీడియో లను విద్యార్థులతో కలసి కలెక్టర్ వీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి వారు భవిష్యత్తులో ఏం కావాలనుకున్నారో అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు అదిరోహించాలని సూచించారు.విద్యార్థులు మీకు మీరే పోటీపడాలని చెప్పారు.పరీక్షలు అంటే భయం లేకుండా మానసికంగా సిద్ధం కావాలని సూచించారు. అనంతరం టెన్త్ విద్యార్థుల స్టడీ అవర్లో పాల్గొని విద్యార్థులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు విద్యార్థులతో మమేకమై సమస్యలు తెలుసుకొని, తద్వారా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని తెలిపారు.జిల్లాలోని గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు నెలలో ఒకరోజు విద్యార్థులతో కలిసి నిద్రించి, ఆ దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిబిసిడిఓ పుష్పలత, డిఎఓ అనురాధ, ఆర్డీఓ ఉమారాణి తహసీల్దార్ రమేష్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

(మొదటి తరువాయి) ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని తెలంగాణా రాష్ట్ర ఆర్.టి.ఐ కమీషనర్ లు పి.వి శ్రీనివాసరావు, బి. అయోధ్య రెడ్డిలు శనివారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన కమీషనర్లకు భద్రకాళి దేవస్థానం కార్యనిర్వహణాధికారి/సహాయ కమీషనర్ రామల సునీత,ఆలయ అధికారులు, అర్చకులు మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ భద్రకాళి దేవస్థానం కార్యనిర్వహణాధికారి/సహాయ కమీషనర్ రామల సునీత,ఆర్.టి.ఐ సిబ్బంది మరియు దేవాలయ పర్యవేక్షకులు కాంతికుమార్, సిబ్బంది తదితరులున్నారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే
# దేశం అభివృద్ధి సాధ్యం

(మొదటి తరువాయి)




ఎం టి ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించలంటే దృఢమైన సంకల్పం, అంకితభావంతో కష్టపడి పనిచేయాలన్నారు. ఆడపిల్లలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. మహిళలు ఎవరిపైనా ఆధారపడకుండా ఉండాలంటే స్వయం సమృద్ధి సాధించాలన్నారు. దీనికోసం విద్య, నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అప్పుడే మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం పొందడంతో పాటు, సామాజికంగా, ఆర్థికంగా ఎదుగుతారని తెలిపారు. అప్పుడు సమాజంలో ఎవరిపైనా ఆధారపడకుండా జీవించవచ్చని తెలియజేసారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో ప్రతి సంక్షేమ పథకం కూడా మహిళలకు లబ్ధి చేకూరే విధంగా ప్రవేశపెడుతుందన్నారు. మహిళలందరూ కూడా అన్ని రంగాల్లో ముందుండి.. ధైర్యంగా ఏ సమస్య వచ్చినా ముందుకు నిలబడి పోరాడే తత్వం అలవర్చుకోవాలన్నారు. అంతేకాకుండా మహిళలు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మీకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారానికి నేనెప్పుడూ ముందుంటానని ఎంపీ హామీ ఇచ్చారు.

## వైద్య ఆరోగ్య సేవలపై సమీక్ష

(మొదటి తరువాయి) జరుగుతున్నది అందువలన వెంటనే స్పందించి ఎంజిఎం నుండి రేడియాలజిస్టను, మత్తు డాక్టర్లను డిప్యూటీషన్ పైన సీకేఎం లో పనిచేయడానికి ఆదేశాలు జారీ చేశారు. ఎంజీఎం ఆసుపత్రికి రెగ్యులర్ సూపరింటెండెంట్ ఏర్పాటుకు డీఎంఈ హైదరాబాద్ వారి తో మాట్లాడి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇందులో పని చేసే డాక్టర్లు సమయపాలన పాటించాలని, ప్రతి రోజు డాక్టర్ల పేర్లు ,డిపార్ట్మెంట్ ,సెల్ నెంబర్ డిస్ప్లే చేయాలని ఆదేశించారు.ఎవరైనా సమయపాలన పాటించకుంటే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు .ఎంజీఎం లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ అవసరం ఉన్నందున అట్టి ఇన్ఫారాస్ట్రక్చర్ కొరకు మంత్రులను లేదా డిఎంఈని సంప్రదించి తగిన సదుపాయాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. ప్రజలు వారి ఆరోగ్య అవసరాల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చినప్పుడు వారికి తగిన వైద్య సేవలు అందించాలని, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది సమన్వయముతో పనిచేసి సమయపాలన పాటించి ఉన్నతమైన సేవలు అందించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగులు కార్యస్థానంలో ఉంటూ సమయపాలన పాటించి సేవలందించాలని, ఎవరైనా నిర్లక్ష్యం చేసినట్లయితే వారి పైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ఎంజీఎం సూపరింటెండెంట్ కిషోర్, డిప్యూటీ డాక్టర్ మురళి ,సీకేఎం హాస్పిటల్ ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ ఆర్ ఎం ఓ డాక్టర్ మురళి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నర్సంపేట సూపర్డెంట్ డాక్టర్ కిషన్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహనదాస్, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట సూపర్డెంట్ డాక్టర్ నరసింహాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరి జీవితాల్లో విఘ్నాలు తొలిగి

# సుఖశాంతులతో విరాజిల్లాలి







**శ్రీ కన్నెమూల గణపతికి అష్టోత్తర పూజ కుటుంబ సమేతంగా గణనాధునికి పట్టు వస్త్రాలు సమర్పించి,అష్టోత్తర పూజ నిర్వహించిన కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**

**వరంగల్ ప్రతినిధి,ఆగస్టు 30,తరంగాలు:** ప్రజలందరి జీవితాల్లో విఘ్నాలు తొలిగి సుఖశాంతులతో విరాజిల్లాలని శ్రీ విఘ్నేశ్వర స్వామిని వేడుకున్నట్లు కేంద్రఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం తెలిపారు.హనుమకొండ 30వ డివిజన్ బాలసముద్రంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కేంద్రఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం కుటుంబ సమేతంగా శ్రీ విఘ్నేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం వేద పండితులు రేగళ్ల రమేష్ మంత్రోత్సరణలతో గణపతి అష్టోత్తర పూజా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ గణపతి అష్టోత్తర పూజ చేసినవారికి విఘ్నాలు తొలగి తలపెట్టిన కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయని తెలిపారు.ఈ పూజ కార్యక్రమంలో గణపతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు సీతారాం రెడ్డి, పొన్నాల రామ్ మోహన్,కన్వీనర్ రవీందర్ రెడ్డి, యూత్ సభ్యులు సతీష్, శ్రీరాం, కళ్యాణ్, సాయిరాం, రాకేష్, అశోక్ రెడ్డి , అరవింద్, మహిళ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.